రైతులకు పరిహారం అందజేయాలి

■ బీర్కూర్ సర్వసభ్య సమావేశంలో సభ్యుల డిమాండ్

మాట్లాడుతున్న ఏవో కమల

నస్రుల్లాబాద్, ఏప్రిల్ 19 : బీర్కూర్‌లోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ రఘు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గ్రోమోర్ కంపెనీలో నకిలీ విత్తనాలను కొనుగోలు చేసి మోసపోయిన రైతులకు నష్టపరిహారం అందజేయాలని, కంపెనీని సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. కొన్ని రోజుల క్రితం వడగండ్ల వనకు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం అందజేసి ఆదుకోవాలని అన్నారు. అక్రమంగా నిర్వహిస్తున్న మూడో నంబరు క్వారీని రద్దు చేయాలన్నారు. స్థానిక అవసరాలకు వే బిల్ రూపంలో ఇసుక అనుమతులను ఇవ్వాలన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రజాప్రతినిధులు సభ దృష్టికి తీసుకొచ్చారు. వ్యవసాయం, విద్యుత్, ఉపాధి హామీ, వైద్య ఆరోగ్య తదితర శాఖలపై ఎంపీపీ సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జులు భాను ప్రకాశ్, మండల ప్రత్యేక అధికారి రవికుమార్, ఎంపీటీసీ సందీప్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

గ్రామాల్లో నీటి సమస్యను పరిష్కరించాలి

మాచారెడ్డి, ఏప్రిల్ 19 : గ్రామాల్లో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించాలని ఎంపీపీ లోయపల్లి నర్సింగ్‌రావు అన్నారు. శుక్రవారం ఎంపీపీ నర్సింగ్‌రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. వేసవి కాలంలో గ్రామాలు, తండాల్లో నీటి సమస్య తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి ఇంటికీ తాగునీటిని అందించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో గోపిబాబు, ఎంపీవో నాగరాజు, ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

హాస్టల్ విద్యార్థులకు కంటి పరీక్షలు

విద్యార్థులను పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

ఎల్లారెడ్డి రూరల్, ఏప్రిల్ 19: పట్టణంలోని ఎస్టీ వసతిగృహం విద్యార్థులకు శుక్రవారం కంటి పరీక్షలు నిర్వహించారు. వసతిగృహంలోని 169 మంది విద్యార్థులను పరీక్షించగా.. వారిలో ఏడుగురికి కంటి అద్దాలు అవసరమని గుర్తించారు. మరో ముగ్గురికి ఇతర కంటి సమస్యలు ఉన్నట్లు గుర్తించి తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలను వివరించారు. డాక్టర్ సంగీత, ఆప్తమాలజిస్ట్ హరికిషన్‌రావు విద్యార్థులను పరీక్షించారు. ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

PUBLIC NOTICE
General public are hereby informed that my client **M/s Shriram Finance Ltd, Branch: BANSWADA** had agreed to accord Loan to **Ganga Veera Kumar S/o Ganga Vittal,** Age 43 Yrs, Occ: Business, R/o H.No.1-75, Pedda Kodapgal (V) Bichkunda (M), Kamareddy (Dist) by mortgage of the schedule referred property of **Smt Ganga Rajitha W/o Ganga Veera Kumar.** The above prospective Loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.
Hence this notice
SCHEDULE OF THE PROPERTY
All that the RCC Roofed (G+1) Building bearing No.1-35/D/30 Assessment No.3100 constructed in Sy No.221/6/1/2 admeasuring total area 2124.20 Sq.fts equal to 236.13 Sq.Yds out of which RCc Roofed Ground Floor Plinth area 1203.18 Sq.fts and RCC Roofed First Floor Plinth area 1203.18 Sq.fts situated in Pedda Kodapgal Village of Pedda Kodapgal Mandal, Kamareddy District, within the limits of Gram Panchayat Pedda Kodapgal, under the jurisdiction of Regn.Sub Dist Bichkunda and Dist.Regn.Nizamabad (Subject matter of Regd.Gift Deed Doct No.237/2024 Dtd. 13.03.2024 SRO Bichkunda) **Bounded as East :** 15 fts wide Road, **West :** Open land of Ganga Veer Kumar, **North :** 25 fts wide Road **South :** Open land of Ganga Veer Kumar
Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad.Cell:98480 94409

PUBLIC NOTICE
General public are hereby informed that my client **M/s Shriram Finance Ltd, Branch: BANSWADA** had agreed to accord Loan to **Munigela Srinivas S/o Munigela Narayana,** Age 47 Yrs, Occ: Business, R/o H.No.2-82, Achampet (V), Nizamsagar (M), Kamareddy (Dist) by mortgage of the schedule referred property of **Smt Munigela Nirmala W/o Munigela Srinivas.** The above prospective Loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice
SCHEDULE OF THE PROPERTY
All that Southern Portion of Open Plot No.38, Lies in Sy No.478/1A, vide G.P.L.P.No. 42/2019/HRO/H1 admeasuring North to South: Eastern side 31.0 feet, Western side 28.0 feet and East to West 40 feet and the total are of which 1180.0 Sq.feet equal to 131.11 Sq.Yds or 109.6 Sq.trs situated at Sadashivanagar (V&M), Kamareddy (Dist) under the Jurisdiction of Regn.Sub Dist Kamareddy and Dist. Regn. Nizamabad (Subject matter of Regd.Sale Deed Doct No. 698/2021 Dtd. 15.01.2021 SRO Kamareddy) **Bounded as North :** Remaining Portion of Open Plot No.38 **South :** Land of N.Laxma Reddy & others **East :** Open Plot No.31 **West :** 33 Feet wide Road
Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad.Cell:98480 94409

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్
WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K Ph: 9640258899/9640468899
NT-311829
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

హోం ఓటింగ్ నిర్వహణపై అవగాహన ఉండాలి

■ కలెక్టర్ జితేశ్ వీ పాటిల్

మాట్లాడుతున్న కలెక్టర్ జితేశ్ వీ పాటిల్

కామారెడ్డి, ఏప్రిల్ 19 : హోమ్ ఓటింగ్ నిర్వహణపై పోలింగ్ అధికారులకు సంపూర్ణ అవగాహన ఉండాలని కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో హోమ్ ఓటింగ్‌పై పోలింగ్ బృందాలు, మైక్రో అబ్జర్వర్లకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ.. భారత ఎన్నికల కమిషన్ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని 80 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, దివ్యాంగులు, అత్యవసర పౌర సేవలలో నిమగ్నమైన వారికి కల్పించిందని అన్నారు. సాధారణ పోలింగ్ తేదీకి ముందుగానే ఈ ప్రక్రియ పూర్తవుతుందని తెలిపారు. ఫారం 12 ద్వారా పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకున్న ఓటర్లకు తప్పనిసరిగా బ్యాలెట్ ద్వారానే ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఎంచుకున్న అభ్యర్థికి ఎదురుగా రైట్ టిక్ మార్క్ చేయాల్సి ఉంటుందని చెప్పారు. ఫారం-13 ఏలో ఓటరు ఇచ్చే ధ్రువీకరణ, పోస్టల్ బ్యాలెట్‌పై సంతకం చేయించాలని, గజిటెట్ అధికారి అటెస్ట్ చేయాలన్నారు. 13 బీ ఇన్నర్ ఎన్వలప్, 13- సీ ఓటర్ ఎన్వలప్, 13-డీ ఎలక్టర్ సూచనలపై అవగాహన కల్పించారు. గత శాసనసభ ఎన్నికల్లో సుమారు 500 మందికి పైగా ఈ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకున్నారని గుర్తు చేశారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అధికారులు సమర్ధవంతంగా విధులు నిర్వహించారని అన్నారు. కార్యక్రమంలో డీపీవో శ్రీనివాస్, డీఆర్డీవో ఏపీడీ మురళీకృష్ణ, డీఈవో రాజు, మత్స్య శాఖ ఏడీ వరదారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడులను పరిశీలించిన కలెక్టర్

ఆరెపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను పరిశీలిస్తున్న కలెక్టర్

రామారెడ్డి/రాజంపేట్, ఏప్రిల్ 19 : రామారెడ్డితోపాటు పోసానిపేట్‌లో ఉన్న ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలను కామారెడ్డి కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ శుక్రవారం సందర్శించారు. పాఠశాలల్లో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, తరగతి గదులను పరిశీలించారు. తరగతి గదుల్లో పెచ్చులూడగా మరమ్మతులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బోరు ద్వారా విడివిడిగా పైపులైన్లు ఏర్పాటు చేసి తాగునీటిని ప్రతి తరగతికి అందించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. కలెక్టర్ వెంట పంచాయతీరాజ్ అధికారులు, ఎంఈవో యోసెఫ్, ప్రధానోపాధ్యాయులు ఆనంద్, మురళి, సీఆర్‌పీ మహ్మద్ తదితరులు ఉన్నారు. రాజంపేట్ మండలం ఆరెపల్లి ప్రాథమికోన్నత పాఠశాల, ఆరెపల్లి తండాలోని పాఠశాలను కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అమ్మ ఆదర్శ పాఠశాలల కింద మంజూరైన పనులను జూన్ 10లోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గ్రామ సమాఖ్యల ఆధ్వర్యంలో పనులు చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. తాగునీరు, మరుగుదొడ్లు వంటి వసతులు, చిన్న చిన్న మరమ్మతు పనులు చేపట్టాలని ప్రధానోపాధ్యాయులు, ఇంజినీరింగ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈ సుష్మారెడ్డి, ఏఈ ఆనందం, ఎంఈవో రామస్వామి, ప్రధానోపాధ్యాయులు, గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు లత పాల్గొన్నారు.

'ఉపాధి'లో కూలీల సంఖ్యను పెంచాలి

■ జిల్లా గ్రామీణ అభివృద్ధి, ముఖ్య కార్యనిర్వహణ అధికారి చందర్ నాయక్

ఉపాధి పనులను పరిశీలిస్తున్న జిల్లా గ్రామీణ అభివృద్ధి, ముఖ్య కార్యనిర్వహణ అధికారి చందర్ నాయక్

బీబీపేట్, ఏప్రిల్ 19: మండలంలోని మాందాపూర్ గ్రామంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి, ముఖ్య కార్యనిర్వహణ అధికారి చందర్ నాయక్ ఉపాధి హామీ పనులు, నర్సరీలను శుక్రవారం పరిశీలించి మొక్కలకు నీరు పోశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించారు. ఉపాధి హామీ, ఐకేపీఎం, సీసీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిబ్బంది సకాలంలో హాజరై ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పథకాలను అందేలా చూడాలన్నారు. ఉపాధి హామీ కూలీలను పెంచాలని, వారిని ఉదయం 10 గంటలలోగా వచ్చి పనులు పూర్తి చేసుకొని వెళ్లేలా చూడాలన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున అక్కడ టెంట్లు, తాగునీటి, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్లు ఉండేలా చూడాలన్నారు. చలివేంద్రాల ఏర్పాటు, నీరువృథా పోకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో పూర్ణ చంద్రోదయకుమార్, ఏపీఎం ఏపీవో కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి

కామారెడ్డి, ఏప్రిల్ 19 : సమ్మర్ కోచింగ్ ఇవ్వడానికి ఆసక్తి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా యువజన, క్రీడల అధికారి దామోదర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ హైదరాబాద్, కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా యువజన, క్రీడల శాఖ కార్యాలయంలో సమ్మర్ కోచింగ్ క్యాంప్-2024 నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మే 1 నుంచి 31వ తేదీ వరకు శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 14 ఏండ్లలోపు బాలబాలికలకు శిక్షణ ఇచ్చేందుకు ఆసక్తి ఉన్న సీనియర్ క్రీడాకారులు, జాతీయ స్థాయి క్రీడాకారులు, పీఈటీ, పీడీలు ఈ నెల 22వ తేదీ కలెక్టరేట్‌లోని రూం నంబర్ 223లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9440292793, 9618126053 ఫోన్ నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

24న జిల్లా అథ్లెటిక్స్ సెలక్షన్స్

కామారెడ్డి, ఏప్రిల్ 19 : కామారెడ్డి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి మిడిల్ అండ్ లాంగ్ డిస్టెన్స్ అథ్లెటిక్స్ సెలక్షన్స్ నిర్వహిస్తున్నట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సెలక్షన్స్ అండర్-14, 16, 18, 20 బాలబాలికలు, మెన్ అండ్ ఉమెన్ క్రీడాకారులకు 100, 400, 600, 800, 1500, 5000 మీటర్ల విభాగాల్లో ఎంపికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెన్ అండ్ ఉమెన్ 20 సంవత్సరాల పైబడిన వారు అర్హులని పేర్కొన్నారు. ఈ పోటీల్లో పాల్గొనేవారు బర్త్ సర్టిఫికెట్, ఎస్సెస్సీ జిరాక్స్‌తో ఈ నెల 24వ తేదీ ఉదయం 8 గంటలకు జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో హాజరకావాలని సూచించారు.

బీఆర్ఎస్ నుంచి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సస్పెన్షన్

భిక్కనూరులో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

భిక్కనూరు, ఏప్రిల్ 19 : బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న భిక్కనూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అమృతరెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో రామేశ్వర్‌పల్లి విండో చైర్మన్ భూంరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు అనంత్‌గౌడ్ మాట్లాడుతూ.. ఇటీవల అమృత్‌రెడ్డి బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ ఇతర పార్టీలో చేరేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడని తెలిపారు. ఈ విషయం మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ దృష్టికి వెళ్లిందన్నారు. ఆయన ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోతిరెడ్డి, కట్టకింది రవీందర్ రెడ్డి, పైతారి స్వామి, మద్ది ప్రమోద్, నర్సింహులు, రవీందర్‌రెడ్డి, మాధుసూదన్ రెడ్డి, కేతి మధు, అశోక్ పాల్గొన్నారు.

మాందాపూర్‌లో వైద్య శిబిరం

బీబీపేట్, ఏప్రిల్ 19: మండలంలోని మాందాపూర్ గ్రామంలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మెడిసిటీ దవాఖాన వారు శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 136 మందికి ఘగర్, బీపీ పరీక్షలు చేసినట్లు దవాఖాన సిబ్బంది తెలిపారు. వివిధ సమస్యలతో ఆపరేషన్ అవసరమున్న 54 మందిని మెడిసిటీ దవాఖానకు తరలించి ఉచిత ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ అంకన్నగారి నాగరాజ్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి నవీన్, రాకేశ్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్, శ్రీకాంత్, డాక్టర్లు వినయ్, శ్రావ్య, సాగర్, స్వాగత్, వంశీ, సంతోష్, మార్కెటింగ్ ఇన్‌చార్జి కుమార స్వామి, నాగార్జున, సత్యనారాయణ, పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

మందులను అందజేస్తున్న దవాఖాన సిబ్బంది

రసవత్తరంగా కుస్తీ పోటీలు

గాంధారి/ఎల్లారెడ్డి రూరల్/ ఎల్లారెడ్డి, ఏప్రిల్ 19: గాంధారి మండలంలోని గౌరారంలో గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన కుస్తీ పోటీలు రసవత్తరంగా సాగాయి. బాన్సువాడ, పిట్లం, లింగంపేట, బిచ్కుంద, మద్నూర్ మండలాలతోపాటు మహారాష్ట్ర, కర్ణాటక నుంచి మల్లయోధులు తరలివచ్చారు. చివరి కుస్తీ పోటీలో విజేతకు వెండి కడెంను బహూకరించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఎల్లారెడ్డి మండలంలోని అల్మాజీపూర్‌లో కొబ్బరికాయ నుంచి వెండి కడెం వరకు కుస్తీ పోటీలు నిర్వహించారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన మల్లయోధులు పోటీల్లో హోరాహోరీగా తలపడ్డారు. గ్రామపెద్దలు సుభాష్ రెడ్డి, బాల్‌రాజ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. నిజాంసాగర్ మండలం నర్వ గ్రామంలో నిర్వహించిన కుస్తీపోటీల్లో విజేతలకు వెండి కడెంలను బహూకరించారు.

గౌరారంలో కుస్తీపోటీల్లో తలపడుతున్న మల్లయోధులు

జిల్లాలోని అమ్మ ఆదర్శ పాఠశాలలకు 20శాతం నిధులు

జిల్లా విద్యాశాఖ అధికారి రాజు

బిచ్కుంద, ఏప్రిల్ 19: జిల్లాలోని 20 మోడల్ అమ్మ ఆదర్శ పాఠశాలలకు 20శాతం నిధులు మంజూరయ్యాయని జిల్లా విద్యాశాఖ అధికారి రాజు తెలిపారు. బిచ్కుందలో శుక్రవారం నిర్వహించిన హెచ్ఎం కిశోర్‌కుమార్ ఉద్యోగ విరమణ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడారు. అమ్మ ఆదర్శ పాఠశాలలకు ఎంపికైన మిగిలిన స్కూళ్లకు కూడా పంచాయతీరాజ్ ఏఈలు ఎస్టిమేట్ చేసి పంపించాలని, నిధులు మంజూరవుతాయని తెలిపారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 11,692మంది విద్యార్థులు ఎస్సెస్సీ పరీక్షలు రాశారని, ఒక్కరు కూడా డిబార్ కాలేదన్నారు. ఈనెల 25వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఓపెన్ టెన్త్ పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. బిచ్కుంద, జుక్కల్, మద్నూర్, డోంగ్లీ మండలాల నుంచి తనకు ఎలాంటి సమాచారం అడిగినా.. సరిగా అందించడం లేదని అసంతృప్తి వ్యక్తంచేశారు. తాను బిచ్కుందకు వస్తున్నట్లు తెలిసినా.. ఎంఈవో రాములు నాయక్ అందుబాటులో లేకపోవడంపై అసహనం వ్యక్తంచేశారు. తనకు కావాల్సిన సమాచారాన్ని కిందిస్థాయి సిబ్బందిని అడిగి తెప్పించుకుంటున్నానని తెలిపారు. సమావేశంలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు కుషాల్, జీటీఏ అధ్యక్షుడు బాల్‌రాజు, ఎస్టీయూ నిజామాబాద్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ధర్మేందర్, శ్రీకాంత్‌తోపాటు రచ్చ శివకాంత్, కొండల్‌రెడ్డి, గాండ్ల గంగాధర్, దత్తాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ప్రమాదాల నివారణపై అవగాహన

లింగంపేటలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఈ రమేశ్‌బాబు

ఎల్లారెడ్డి రూరల్, ఏప్రిల్ 19: విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యుత్ సిబ్బందికి శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. లింగంపేటలోని రైతువేదికలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఎస్ఈ రమేశ్‌బాబు మాట్లాడారు. విద్యుత్ సిబ్బంది ప్రమాదాల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యుత్ సరఫరా చేసే లైన్లు ప్రమాదకరమైనవని తెలిపారు. మరమ్మతులు, శుభ్రం చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యుత్ సరఫరా అయ్యే లైన్లకు తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ ఎలా సరఫరా చేయవచ్చునో ఆయన వివరించారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి డీఈఈ గణేశ్, ఏఈ సత్యనారాయణ గౌడ్, డివిజన్ స్థాయి విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు పోషకాహారం అందించాలి

జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి యాదగిరి

బాన్సువాడ బీసీ బాలుర వసతి గృహంలో రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి యాదగిరి

బాన్సువాడ టౌన్, ఏప్రిల్ 19: వసతి గృహాల్లోని విద్యార్థులకు ప్రభుత్వం సూచించిన విధంగా పోషకాహారం అందించాలని జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి యాదగిరి అన్నారు. బాన్సువాడలోని బీసీ బాలుర వసతి గృహాన్ని ఆయన శుక్రవారం సందర్శించారు. వసతి గృహంలోని స్టాక్ వివరాలు, విద్యార్థుల రికార్డును పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు తెలుసుకున్నారు. వారి చదువుపై ఆరా తీశారు. వచ్చే ఏడాది హాస్టల్‌లో విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున అందుకు సంబంధించిన సదుపాయాలు కల్పించాలని వార్డెన్ శ్యాంకుమార్‌కు సూచించారు. కార్యక్రమంలో వసతి గృహం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మించారు.. వంతెన మరిచారు

డోంగ్లీ - మేనూర్ గ్రామాల మధ్య ప్రమాదకరంగా ఉన్న వంతెన

డోంగ్లీ, ఏప్రిల్ 19: మండలంలోని పలు గ్రామాల్లో రహదారి విస్తరణ పనులు చేపట్టారు. కానీ వంతెనలు, కల్వర్టుల విస్తరణను మరిచిపోయారు. దీంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని మండల ప్రజలు వాపోతున్నారు. డోంగ్లీ - మేనూర్ గ్రామాల మధ్య ఆరేండ్ల క్రితం డబుల్ రోడ్డు నిర్మించారు. మధ్యలో ఉన్న కల్వర్టును మరిచారు. పెద్ద టాక్లీ - సిర్పూర్ మధ్య వంతెన నిర్మాణం చేపట్టలేదు. పాత వంతెనకు రక్షణ గోడలు లేకపోవడంతో ప్రమాదం సంభవించే అవకాశం ఉన్నదని వాహనదారులు అంటున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి తగిన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

17 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు

ముగ్గురికి రెండు రోజుల చొప్పున జైలు శిక్ష

వినాయక్‌నగర్, ఏప్రిల్ 19 : నిజామాబాద్ ట్రాఫిక్ పోలీసులు ఇటీవల నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 17 మంది పట్టుబడగా వారిపై కేసులు నమోదు చేశారు. వారికి ట్రాఫిక్ సీఐ వెంకటనారాయణ కౌన్సెలింగ్ నిర్వహించారు. వాహనదారులను శుక్రవారం నిజామాబాద్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ సయ్యద్ ఖదీర్ ఎదుట హాజరు పర్చారు. 14 మంది వాహనదారులకు రూ.17,600 జరిమానా విధించారు. మిగతా ముగ్గురికి రెండు రోజుల చొప్పున జైలు శిక్ష విధించినట్లు నిజామాబాద్ ట్రాఫిక్ ఏసీపీ నారాయణ వెల్లడించారు. మద్యం తాగి వాహనాలు నడుపవద్దని, ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని కోరారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఎల్లారెడ్డి/ కామారెడ్డి, ఏప్రిల్ 19: వేసవి కాలంలో అగ్నిప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎల్లారెడ్డి అగ్నిమాపక అధికారి కిష్టయ్య అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఎల్లారెడ్డి సూపర్ స్పెషాలిటీ వైద్యశాల ప్రాంగణంలో డాక్టర్లు, సిబ్బందికి అగ్ని ప్రమాదాలపై శుక్రవారం అవగాహన కల్పించారు.

అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది సురేందర్, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

కామారెడ్డిలోని పలు దుకాణాల్లో అగ్ని ప్రమాదాల నివారణపై ఫైర్ సిబ్బంది అవగాహన కల్పించారు. అగ్నిమాపక సిబ్బంది సయ్యద్ మహమూద్ అలీ మాట్లాడుతూ.. అగ్ని ప్రమాదాలు సంభవించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డిలో అవగాహన పోస్టర్లను ప్రదర్శిస్తున్న ఫైర్ అధికారులు

ఎల్లారెడ్డిలోని ప్రైవేటు దవాఖానలో అవగాహన కల్పిస్తున్న ఫైర్‌సిబ్బంది